ChimataMusic.com
Patha Patala Parnasala

# గల గల పారుతున్న గోదారిలా

చిత్రం: గౌరి (1974)

పాడినవారు: బాలు

సంగీతం: సత్యం

గీత రచయిత:

---

పల్లవి:

లా.. లా లా లా.. హే.. హే హే హే..

గల గల పారుతున్న గోదారిలా..

రెప రెప లాడుతున్న తెరచాపలా..

ఈ చల్లనీ గాలిలా.. ఆ పచ్చనీ పైరులా..

నీ జీవితం సాగనీ.. హాయిగా.. హే..

ChimataMusic.com
Patha Patala Parnasala

గల గల పారుతున్న గోదారిలా..

చరణం 1:

అందాల పందిరి వేసే ఈ తోటలు

లాలించి సేదను తీర్చే ఆ బాటలు

నాగలి పట్టే రైతులు.. కడవలు మోసే కన్నెలు

బంగరు పంటల సీమలు.. చూడరా.. హే..

గల గల పారుతున్న గోదారిలా..

రెప రెప లాడుతున్న తెరచాపలా..

ఈ చల్లనీ గాలిలా.. ఆ పచ్చనీ పైరులా..

నీ జీవితం సాగనీ.. హాయిగా.. హే..

గల గల పారుతున్న గోదారిలా..

<u>చరణం 2:</u>

దేశానికాయువు పోసే ఈ పల్లెలు..

చల్లంగ ఉండిననాడే సౌభాగ్యము

సత్యం.. ధర్మం నిలుపుటే..

న్యాయం కోసం పోరుటే..

పేదల సేవల చేయుటే.. జీవితం.. హే

గల గల పారుతున్న గోదారిలా..

ChimataMusic.com
Patha Patala Parnasala